## ప్రజలెవరూ కాంగ్రెస్‌ను నమ్మడం లేదు..



ఖానాపురం, నవంబర్ 25: ధరణి రద్దంటున్నందుకే కాంగ్రెస్ పార్టీని ప్రజలెవరూ నమ్మటం లేదు. ధరణి వచ్చినంక రైతుల బాధలు తీరినై. పనులు వదిలేసుకొని నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. ధరణితో రైతులకు భూముల మీద భరోసా కలిగింది. గతంలో ఒకరి భూములు మరొకరికి పట్టా అయ్యేది. ఇప్పుడు రైతు వేలి ముద్ర లేకుండా భూములు పట్టాలు కావు. ఇంత మంచిగా సీఎం కేసీఆర్ ధరణిని తీసుకొస్తే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు నచ్చడం లేదు. రైతులు సంతోషంగా బతకొద్దా. నాయకుల చుట్టూ తిరుగుతూ ఉండాలా?. పాత రెవెన్యూ వ్యవస్థ మళ్లీ వస్తే దళారులదే రాజ్యం నడుస్తది. దీన్ని రైతు కోరుకోవడం లేదు. ధరణిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నందుకే కాంగ్రెస్‌పై రైతులకు ఆగ్రహం కలుగుతున్నది. ధరణిని ఇలాగే కొనసాగించాలి.

**- జాటోత్ బాలూనాయక్, రైతు, కొత్తూరు**

## 24 గంటల కరెంట్‌తో రైతుల కష్టాలు తీరినయి



నెక్కొండ: కాంగ్రెస్ జమానాలో కరెంట్ లేక కళ్లముందే పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం, నాయకులు పట్టించుకోలె. రాత్రిపూట మాత్రమే కరెంట్ ఇచ్చేటోళ్లు. బావుల వద్దకు ఎళ్లి ఎందరో రైతులు కరెంట్ షాక్, పాము, విషపురుగుల కాటుతో చనిపోయిండ్లు. పంట చేతికొచ్చే సమయానికి సరైన కరెంట్ లేక, సరిపడా నీళ్లు పారియ్యక పంట ఎండిపోవడం, రైతులు అప్పులపాలవడం, అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకునేటోళ్లు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిలిచారు. పెట్టుబడి కోసం రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తుండడంతో రైతు కుటుంబాల్లో వెలుగులు నిండాయి. రైతు బీమాతో ఆపదలో చిక్కిన కుటుంబాలకు ధీమా ఏర్పడింది. రైతులంతా సీఎం వెంట నిలబడి ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలె.

**- మల్‌రెడ్డి కోటిరెడ్డి, రైతు, నెక్కొండ మండలం**



# ఊసరవెల్లి నాయకులతో జాగ్రత్త

- కాంగ్రెస్‌ది కాళ్లు మొక్కించుకునే సంస్కృతి
- యువకులను తప్పుదోవ పట్టిస్తారు..
- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ సస్యశ్యామలం
- ఎన్నికల తర్వాత 2200 డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ
- తూర్పు కోటను అభివృద్ధి చేశా
- అవకాశమిస్తే మరింత ప్రగతి
- ఆలోచించి నిర్ణయం తీసుకొని మరోసారి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ తూర్పు అభ్యర్థి నరేందర్

ఖిలావరంగల్, నవంబర్ 25: ఊసరవెల్లిలా రంగులు మార్చే నాయకులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోరారు. శనివారం ఆయన ఖిలావరంగల్ 37వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారాన్ని కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే, డివిజన్‌లోని శంభునిపేట గిరిప్రసాద్‌నగర్, ఎంఎంనగర్, బుడగ జంగాల కాలనీలో ముమ్మర ప్రచారం చేయగా, మహిళలు వారికి బోనాలు, బతుకమ్మలు, పీరీలతో ఘన స్వాగతం పలికారు. యువత గజమాలతో సత్కరించి మద్దతు తెలిపింది. ముఖ్య అతిథులుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, మాజీ ఎమ్మెల్యే దొనపూడి రమేశ్‌బాబు, సరోగసి బోర్డు సభ్యురాలు డాక్టర్ హరి రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులది కాళ్లు మొక్కించుకునే సంస్కృతి అని విమర్శించారు. వారిని గెలిపిస్తే యువత భవిష్యత్‌ను నాశనం చేసే ప్రమాదం ఉందనని తెలిపారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. రూ. 4100 కోట్లతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. 37వ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని చెప్పారు. డివిజన్‌లో 450 మందికి గృహలక్ష్మి పథకం మంజూరు చేయించామన్నారు. దూపకుంటలో 2200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించామని, ఎన్నికల తర్వాత వాటిని అర్హులకు పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి నిరుపేదలకు 60 గజాలుగా ప్లాట్లు చేసి పంపిణీ చేస్తామన్నారు. తూర్పు కోటను అభివృద్ధి చేసిన తనను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బిల్లా కవిత, శ్రమశక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్, ఆకుల ఉషశ్రీ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్, డివిజన్ ఇన్‌చార్జి బిల్లా రవి, అచ్చ విద్యాసాగర్, అర్షం రాంబాబు, శ్రీనివాస్, బోలుగొడ్డు శ్రీనివాస్, సంగరబోయిన ఉమేశ్, వాసుదేవ్, కరుణాకర్, శ్రీధర్‌రెడ్డి, మురళి, ఉల్ఫత్, అభిషేక్, మేకల ఎల్లయ్య, నలిగంటి నవీన్, ఫిరోజ్, ఏలియా, సురేశ్, హరి, ఠాగూర్, అరుణ పాల్గొన్నారు.



తూర్పుకోటలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌కు మద్దతుగా వచ్చిన ప్రజలు

### బీఆర్ఎస్‌కు విశ్వకర్మ సంఘం మద్దతు

నరేందర్‌కు ఖిలావరంగల్‌లోని విశ్వకర్మ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మూడు కోటలకు సంబంధించిన 800 మంది ఓటర్లు కాసుల ప్రతాప్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. మెట్టు దర్వాజ నుంచి మధ్యకోట వరకు ర్యాలీ నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమ, చిట్టిమల్ల రాంభద్రయ్య, మట్టెవాడ సూర్యప్రకాశ్, పెద్దపెల్లి సుధాకర్, మట్టెవాడ శ్యామ్, దయాకర్, దామోదర్, రమేశ్, శ్రీనివాస్, వరుణ్, వెంకటేశ్, యుగంధర్, రవి, రాజేశ్, సాయికుమార్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



తూర్పుకోటలో మాట్లాడుతున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి

### అభివృద్ధిని చూసి కేసీఆర్‌కే పట్టం కట్టాలి

కరీమాబాద్: తెలంగాణను అన్ని విధాలా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కే ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోరారు. శుక్రవారం రాత్రి 42వ డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అన్ని వర్గాల వారికి బీఆర్ఎస్ సర్కారు అండగా నిలుస్తున్నదన్నారు. అభివృద్ధి కొనసాగాలన్నా.. అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నా మరోమారు కేసీఆర్ సీఎం కావాలన్నారు. ఎన్నికలప్పుడే కనిపించే ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని నన్నపునేని కోరారు. ప్రచారంలో భాగంగా మహిళలు ఎమ్మెల్యేకు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన, డివిజన్ అధ్యక్షుడు కక్ర కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### పార్టీలో చేరిన వారికి అండగా ఉంటా

గిర్మాజీపేట: తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, ఎన్నికల ఇన్‌చార్జి వగిలిశెట్టి అనిల్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురికి నరేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### ఎరుకల కులస్తులకు బీఆర్ఎస్ అండ

పోచమ్మమైదాన్: ఎరుకల కులస్తులకు బీఆర్ఎస్ సర్కారు అండగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తిలక్‌రోడ్డులోని కేవీఎస్ ఫంక్షన్ హాల్‌లో కార్పొరేటర్ ఓని స్వర్ణలతా భాస్కర్ అధ్యక్షతన ఎరుకల సంఘం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఎరుకల కులస్తులందరూ తనకు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల తర్వాత ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో రెండు కంపెనీలు ఏర్పాటు చేయించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాలకొండ భాస్కర్, రాజశేఖర్, పల్లకొండ హరి, ఓని రజిత, పి.కల్పన, రాయపురం సమ్మయ్య, పాలకుర్తి సాంబయ్య, దేవర ప్రసాద్, పద్మ, గంగాధర్, ఓని నారాయణ పాల్గొన్నారు.

# వాడవాడలా బీఆర్ఎస్ ప్రచారం

- సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓట్ల అభ్యర్థన
- నన్నపునేనిని గెలిపించాలని విజ్ఞప్తి
- కారు గుర్తుకు ఓటు వేయాలని నాయకుల ప్రచారం
- బీఆర్ఎస్‌కు గౌడ సంఘం మద్దతు

కరీమాబాద్, నవంబర్ 25: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శనివారం బీఆర్ఎస్ నేతలు వాడవాడలా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేని నరేందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా నన్నపునేని నరేందర్ గెలుపు కోసం గౌడ సంఘం తరఫున నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉర్సులోని తాళ్ల మండువాలో గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ–1 చైర్మన్ మండా వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. బీఆర్ఎస్ గెలుపునకు తమవంతు కృషి చేస్తామన్నారు. తూర్పులో నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో నాగపురి సంజయ్‌బాబుగౌడ్, బత్తిని హరిగౌడ్, నాగపురి వెంకటేశ్వర్లు, మండ శ్యామ్‌గౌడ్, బత్తిని రాజు, నాగపురి కుమారస్వామి, నాగపురి బలరాం, గొడిశాల వెంకన్న, పొగాకు సందీప్, నాగపురి అశోక్, పూజారి విజయ్ పాల్గొన్నారు. అలాగే, 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో పలు పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు యువకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి నాయకులు వెలిదె శివమూర్తి, వంగరి కోటి, బొల్లం రాజు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### నన్నపునేనిని భారీ మెజార్టీతో గెలిపించాలి

గిర్మాజీపేట/పోచమ్మమైదాన్/కాశీబుగ్గ: నరేందర్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకుల ప్రచారం నన్నపునేనిని భారీ మెజార్టీతో గెలిపించాలని 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష అన్నారు. 25, 26, 28, 33 డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి తూర్పును అన్ని విధాలా అభివృద్ధి చేసిన నరేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, శ్రీపతి శ్రీహరి, జన్ను శ్యామ్, మీరిపెల్లి వినయ్‌కుమార్, మంజుల, జెట్టి రాజ్‌కుమార్, బర్మా స్వామి, బాగల్ కల్యాణ్, జన్ను స్కైలాబ్ పాల్గొన్నారు. అలాగే, 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన–నవీన్ దంపతులు వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈవీఎంలోని క్రమసంఖ్య నాలుగో నంబర్‌లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేనిని అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపే ఆహ్వాన పత్రికకు బట్టలబజార్‌లోని వేంకటేశ్వరాయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు, డివిజన్ ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు, సీనియర్ నాయకుడు కొలిపాక శ్రీనాథ్ పాల్గొన్నారు. అలాగే, నన్నపునేని గెలుపు కోసం 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవితా రాజుయాదవ్ ఆధ్వర్యంలో దేశాయిపేట, సెకండ్ డాక్టర్స్ కాలనీ, వీవర్స్‌కాలనీ, స్నేహనగర్, గౌతమీనగర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. 22వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో అపార్ట్‌మెంట్ వాసులను ఓట్లు అభ్యర్థించారు. 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ ఫుర్ఖాన్ ఆధ్వర్యంలో గడప గడపకూ వెళ్లి ప్రచారం చేశారు. 20వ డివిజన్ కాశీబుగ్గలో మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే, 18వ డివిజన్‌లో మడిపెల్లి సామ్యూల్ ఆధ్వర్యంలో కారు గుర్తు ఓటు వేయాలని కోరారు. అంతేకాకుండా ఎమ్మెల్యే నరేందర్‌ను మరోమారు ఆశీర్విదించాలని కోరుతూ ఆయన సతీమణి వాణి కార్పొరేటర్ గందె కల్పనతో కలిసి పిన్నవారివీధి, డాల్ఫిన్ వీధి, దుర్గేశ్వరస్వామి దేవాలయం గల్లీలో ఆహ్వాన పత్రికలు అందిస్తూ ప్రచారం చేశారు.



గిర్మాజీపేట: ప్రచారం చేస్తున్న నన్నపునేని వాణి



కరీమాబాద్: నన్నపునేనికి మద్దతు తెలుపుతున్న గౌడ సంఘం నాయకులు